ఆయనొకసారి అన్నాడు. అలా అన్న పదేళ్ళలోపునే ఆ సామ్రాజ్యం విచ్ఛిన్నం కావడం ప్రారంభమైంది. అది దాదాపు పూర్తిగా అంతం కావడాన్ని కూడా ఆయన తన కళ్ళతోనే చూశాడు.

● ● ●

అందరిదీ ఒక దార్రి, ఉలిపికట్టెదొకదారి అన్నట్టు ఇండొనీసియా ధోరణి మొదటినుంచి విచిత్రంగా వుంటూ వచ్చింది. ఇప్పుడది ఐక్యరాజ్యసమితి సభ్యత్వానికి రాజీనామా ఇచ్చింది. దీనికి కారణం మలేసియాకు భద్రతాసంఘంలో సభ్యత్వం ఇవ్వడం. సారవాక్, ఉత్తర బోర్నియో, సింగపూర్, మలయాలతో కలిపి మలేసియా సమాఖ్యను స్థాపించడం డాక్టర్ సుకర్ణోకు గిట్టలేదు. దానిపై రెండేళ్ళుగా ఆయన ప్రచ్ఛన్న యుద్ధం సాగిస్తున్నాడు. వీలైతే ప్రత్యక్ష యుద్ధం సాగించటం కూడా ఆయన ఆశయం. అయితే, బ్రిటన్ సైనికంగా మలేసియాకు సహాయ పడుతున్నందున ఆయన ఆటలు సాగడంలేదు.

మలేసియా సమితిలో సభ్యత్వం గల రాజ్యం. సమితికి సంబంధించిన ఏ అనుబంధ సంఘాలలోనైనా సభ్యత్వం పొందడానికి దానికి హక్కువుంది. దాని సాధారణ సభ్యత్వానికి అభ్యంతరపెట్టని ఇండొనీసియా, సమితి ఉపాంగమైన భద్రతాసంఘంలో మలేసియా సభ్యత్వాన్ని ఎందుకు వ్యతిరేకించాలో తెలియదు. ఇది కేవలం మొండితనం తప్ప మరేమీకాదు.


ఇండొనీసియా సమితి నుంచి తప్పుకున్నంత మాత్రాన నష్టం లేకపోవచ్చు. కాని ప్రతి సభ్యదేశం సమితిలో తనకు నచ్చని పని జరిగినప్పుడల్లా తప్పుకొనడం ప్రారంభిస్తే మటుకు అది ప్రమాదకరమే. సమితి మనుగడే సందిగ్ధం కాగలదు. ఇప్పటికే ఆర్థికంగా సమితి కార్యకలాపాలు ఒడుదొడుకుల్లో పడ్డాయి. సోవియట్ కూటం బకాయిల సమస్యతో సమితి పెద్ద సంక్షోభంలో పడింది. ఈ స్థితిలో ఇండొనీసియా ఉపసంహారణ విచారకరం.

అంతేకాక, దీనివల్ల ఇండొనీసియా చైనాకు మరింత సన్నిహితం అయ్యే అవకాశంకూడా వుంది. ఆగ్నేయాసియాలో విస్తరణ కాంక్షలు పెంచుకుంటున్న చైనాను ఇండొనీసియా వెనకవేసుకుని రావడం దానికి మరింత ప్రోద్బలమివ్వడమే కాగలదు. ఇదికూడా చింతించదగ్గ విషయమే.

□□□








'నే వెళ్తున్నానోయ్!'
కారిడర్‌లోని కారుపైనే దృష్టిని వుంచి అన్నాడు మూర్తి.

లోపల్నుంచి సమాధానం రాలేదు.

'శ్యాం!'

'ఊఁ'

శ్యామసుందరి వచ్చి అతనికి దగ్గర్లో నిల్చుంది.

'నాకోసం ఎదురుచూస్తూ కూర్చోకు. భోంచేసి పడుకో' అన్నాడు మూర్తి భార్యముంగురుల్ని చేతితో సవరిస్తూ.

'వెళ్ళక తప్పదంటూరా' దీనంగా అడిగింది శ్యామసుందరి.

'ఏమిటోయ్ ఆ బేలతనం!... నీవెప్పుడూ యింతేగా'

'అది కాదండీ, వర్షం పడుతోంది...' అంటూ మధ్యలో ఆపింది శ్యామసుందరి భర్త ముఖంలోకి చూస్తూ.

"తడుస్తానని భయమా?" మూర్తి నవ్వాడు.

"తడుస్తారని కాదండీ, చినుకులు పడుతూండగా బయలుదేరకూడదంటారు."

"ఏ శకునశాస్త్రంలో రాసుందో!" ఎగతాళిగా అన్నాడు మూర్తి.

శ్యామసుందరి మాట్లాడలేదు. ఏ శకునశాస్త్రంలో రాసున్నదీ చెప్తే ప్రయాణం ఆపుకుంటారా అని అడగాలనుకుంది. తన పిచ్చిగాని, శకునాలంటే నమ్మకంలేని ఆయన తన శంకల్ని అనుమానాల్ని లెక్క చేస్తారా. అయినా తను ఉండబట్టలేక శకునం సంగతి ప్రస్తావిస్తుంది. ఫలితంగా తనకు దక్కేది వెటకారమూ, వెక్కిరింపూను. తమకిది మామూలే.

అలోచిస్తూ నిల్చున్న శ్యామసుందరిని చూస్తూ అన్నాడు మూర్తి: 'నాకి శకునాలమీద నమ్మకం లేదని నీకు తెలుసుగా. అయినా నే వెళ్ళటం రాచకార్యాలమీద, శుభకార్యాల మీద కాదుగా. నన్నొదిలి రేపు పుట్టబోయే నీపుత్రుడికి నేర్పుకుందువు గాని లే నీనమ్మకాల్ని.' శ్యామసుందరి బుగ్గమీద చిటికవేసి గడపదాటి కారువైపు నడిచాడు మూర్తి.

భర్త మాటలకి సిగ్గును మూట కట్టుకుంది శ్యామసుందరి. ఏవేవో మధురమైన వూహాలు మదిలో మెదలగా పరవశంతో తేలిపోతూ 'నమ్మకాల్లో మాత్రం ఈ తండ్రికి కొడుకు కాడా వాడు' అనుకుంది.

● ● ●

పుడమి తల్లిపై కోపగించుకుంటున్నదా అన్నట్లు గర్జిస్తోంది ఆకాశం. కారు మేఘాలు నాలుగుదిక్కులా పరుచుకున్నాయి. సన్నని చినుకుల్తో ప్రారంభమైన వర్షం రాను రాను తీవ్రతరమైంది. నేలంతా జలమయం కావటంతో ఏదిరోడ్డో ఏదికాదో కూడ తెలియటంలేదు. కాని మూర్తికి ఆ రోడ్డు క్రొత్త కాదు. అర్ధరాత్రైనా సరే, పిడుగులు పడ్తున్నా సరే, సగంనిద్రపోతూనైనా అంగుళం కూడా ప్రక్కకు తొలగకుండా రోడ్డుమీదనే కారును నడుపగలడు. ఆ మాటకొస్తే ఆ రోడ్డు తనకంటే ఆ కారుకే బాగా తెలుసేమో!

ప్రతిరోజూ సాయంత్రం ఇరవై మైళ్ళ దూరంలోవున్న పట్నానికివెళ్ళి ప్రొద్దుపోయేవరకూ మిత్రులతో కాలక్షేపం చేసిరావటం అతనికి పరిపాటి.

వర్షం పడుతూనే వుంది. వర్షం పడుతున్న శబ్దంలో కారుచేసే శబ్దం కలిసిపోయి లయబద్ధంగా వీనులకు విందుగా విన్పిస్తోంది. ఫ్రంట్ మిర్రర్‌పై పడే చినుకుల్ని ఎప్పటికప్పుడు తుడుస్తోంది 'వైపర్.' అప్పుడప్పుడు ఒకచిన్న నీటిబిందువు ఎలాగో లోపలికి చింది మీద పడుతోంది. మూర్తి మనసు తడిగా, మెత్తగా, మత్తుగా, హాయిగా వుంది. చల్లటి వాతావరణం. కొంచెం వెచ్చదనం కోసం సిగరెట్ వెలిగిస్తే యింకా హాయిగా వుంటుందనిపించింది. కారు నడుపుతూనే సిగరెట్ తీసి వెలిగించాడు మూర్తి.

వర్షం తగ్గేసూచన లేమీ కన్పించలేదు. ముసురుపట్టుందేమో ననిపించింది మూర్తికి. 'ముసురు' అనుకోగానే శర్మ గుర్తుకొచ్చాడు. ఉత్సాహంలేని ఊకదంపుడు కబుర్లు చెప్తుంటే 'ఏమిటోయ్ ముసురు' అంటాడు శర్మ, ముసురు అనే పదానికి ఒక మెటఫారికల్ మీనింగును ఆపాదిస్తూ. కాని రాధాపతి అలా కాదు. ముసురు పట్టినప్పుడు ఫ్రిజిడేర్‌లోని గడ్డపెరుగుతో భోంచేస్తే బ్రహ్మానంద పడ్తాడు. తనకు? వెచ్చగా సిగరెట్ పీలుస్తూ, ముసురుతో పెనవేసుకున్న కొన్ని మధుర సంఘటనల్ని నెమరువేసుకుంటూ కారు నడపటం సరదా!

ఇలాంటి వాతావరణంలో ఇంటి వద్ద కూర్చోమంటుంది శ్యాం. పాపం శ్యాం ఉత్త అమాయకురాలు. మూఢనమ్మకాలు జాస్తి. అలాగని ఫక్తు సనాతనపరురాలూ కాదు. తన అల్ట్రా మోడరన్ అలవాట్లకు ఏ విధంగానూ అభ్యంతరం చెప్పదు. ఎటొచ్చీ శకునాల వద్దనే ఆమె తరహా తనకు నచ్చదు. అప్పుడప్పుడు అనిపిస్తుంది కూడా. తనని ఎక్కడికీ వెళ్ళనీకుండా యింట్లోనే వుంచడానికి శకునాలని ఒక కారణంగా మాత్రమే వాడుతున్నదేమోనని, గర్భవతులు ఎక్కువ కాలాన్ని భర్తల సాన్నిధ్యంలో గడపటానికి ఉబలాటపడతారని, అది వారికెంతో ఆనందాన్నిస్తుందని అంటారు, అందుకే కాబోలు! ఆ కోరిక ఈరోజు ఆమెలో కొట్టవచ్చినట్టు కన్పడింది. కాని పట్నం వెళ్ళకుండా ఎలా మానటం? ఈ రోజు తప్పకుండా వస్తానని మాట యిచ్చాడు సూర్యానికి. సూర్యం ఇవాళ పార్టీ ఏర్పాటు చేశాడు, తనకు గెజిటెడ్ ప్రొమోషన్ వచ్చిన సందర్భంలో. గెజిటెడ్ ఆఫీసరైనా సూర్యం తండ్రి దగ్గర మామూలు సూర్యనారాయణశాస్త్రి మాత్రమే. ఇంట్లో ఉన్నంతసేపూ సంధ్యావందనం, ఆచారం, అట్టహాసమూను. బైటకొస్తేచాలు, ఆచారాల్ని, నియమాల్ని మూటగట్టి లోపల చిలుకకొయ్యకు తగిలించి వస్తాడు. సూర్యాన్ని తల్చుకుంటే నవ్వు

విహారి, శాలివాహన

వస్తుంది కూడా. 'వాడికేరా తండ్రి చాటు ఆఫీసరు' అని మిత్రులంతా అటుబు పట్టిస్తుంటే నవ్వుతూ ఊరుకొనేవాడు. అంతేమరి, కొంతమంది ఇతరులకోసం ఆచారాల్ని ఆచరిస్తారు. మూఢనమ్మకాలను మెళ్ళో వేసుకుంటారు.

మూఢనమ్మకాలకు మూలపురుషుడిలాంటివాడుమురహరి. మురహరి తనకు బావ అవుతాడు. తన వయస్సువాడే. హైస్కూల్లో తెలుగు పండితుడు.

ఆరోజు ...

తను నిజంగా మర్చిపోలేని రోజు—

ఆ సంవత్సరమే తనకు చదువు ముగిసింది. చెల్లెల్ని చూడ్దామని వాళ్ళవూరు వెళ్ళాడు.

చెల్లెలికిపురుడొచ్చేరోజులు. అప్పటికే అస్వస్థతగా వుంది. తన రాక ఆమెకు ఎంతో సంతోషాన్ని కలుగజేసింది. ఆరోజు స్వయంగా వంట చేసి తన కిష్టమైన పిండివంటల్ని చేసిపెట్టిందికూడా. ఆ రాత్రికే నొప్పులు ప్రారంభమయాయి కమలకు. ఎవరో దాదివచ్చింది. రేపటి దాకా పురుడురాదు లెమ్మనిచెప్పి వెళ్ళింది ... అర్థరాత్రయింది. చెల్లెలికి నొప్పులెక్కువయాయి. విపరీతమైనబాధ ననుభవిస్తూ కేకలు పెడుతోంది.

'బావా చెల్లెల్ని హాస్పిటల్లో జాయిన్ చేయించరాదూ", అన్నాడు తను.

'ఇప్పుడా!'

'ఆఁ, ఇప్పుడే. అర్థరాత్రైనా ఇలాంటి కేసుల్ని ఎడ్మిట్ చేసుకుంటారు. నే చెప్తాను, రా...'

'అదికాదు మూర్తీ...!'

'ఏమిటి మీ అనుమానం?'

'ఈ పూట అమావాస్య.'

'అయితే?'

'అయితే ఏముందీ. అమావాస్య. అంతే.' ఈమాత్రం తెలియదా అన్నట్లు చూశాడు మురహరి.

అప్పటి కర్థమైంది తనకు, హాస్పిటల్లో చేర్పించటానికి తిథి వార నక్షత్రాలు చూస్తున్నారని. తనకు కోపం వచ్చింది. అసహ్యం వేసింది కూడా. ప్రాణాలు పోతున్నా మూఢ విశ్వాసాల ముసుగుల్లోనించి తప్పుకోటానికి యిష్టపడని మూర్ఖులు. ఇక దేశమే గతిని ప్రగతిని సాధిస్తుంది?

'అమావాస్య అని మీన మేషాలు లెక్కిస్తూ కూర్చుంటే అవతల ప్రాణం దక్కటం కష్టమౌతుంది బావా! చదువుకున్నవాడివి. కొంచెం వివేకాన్ని ఉపయోగించు' కొంచెం కఠినంగానే అన్నాడు.

మురహరి మెత్తపడ్డాడు. కాని, అతని తల్లి ససేమిరా అంది. ఐనా తను లెక్కచేయదల్చుకోలేదు. చెల్లెల్ని హాస్పిటల్లో చేర్పించాడు.






డాక్టరు ఇంజక్షనిచ్చింది. తెల్లవారేవరకూ పురుడురాదని చెప్పింది. మురహరితల్లి కోడల్ని కనిపెట్టుకుని హాస్పిటల్లోనే కూర్చుండిపోయింది. తనూ, మురహరి యింటికొచ్చి పడుకున్నారు.

బాబును ప్రక్కలో పడుకోపెట్టుకున్న మురహరి నిద్రపోలేదు. తనలో తను కుమిలిపోతున్నాడు.

'ఏమిటి బావా నీకీ పిచ్చి' అన్నాడు తను.

'బాబుకు కమల అన్యాయంచేసి పోతుందేమో' అన్నాడు మురహరి చిన్నపిల్లవాడిలాగా.

'ఊరికే భయపడకు, ఇప్పుడేమయిందని? కమలను హాస్పిటల్లో చేర్చాంకదా! డాక్టరుకూడా ఫరవాలేదంది!'

'వాళ్ళు అలాగే అంటారుమూర్తీ!' భారంగా నిట్టూరుస్తూ అన్నాడు మురహరి.

తర్వాత ఎవరూ మాట్లాడలేదు. బాబు నిశ్చింతగా నిద్రపోతున్నాడు. దూరాన ఎక్కడో లారీ హారను మాత్రం విన్పిస్తోంది. తనకు మ్రాగన్నుగా నిద్రపట్టింది. ఏదో అరుపు విన్పించి లేచాడు. మురహరి లేచి కూర్చొని చేతుల్లో ముఖాన్ని దాచు

రోడ్డుప్రక్కనున్న చెట్టు క్రిందకు మూర్తి కారును పోనిచ్చాడు.

మిరుమిట్లుగొలిపే మెరవు. మిన్ను విరిగి మీదపడ్డట్లుగా శబ్దం. కారు వేగాన్ని తగ్గించాడు మూర్తి.

ఎదురుగా వంతెన కూలిపోయి వుంది. మూర్తికి గుండె ఆగిపోయినట్లయింది. వంతెనమీద పిడుగు పడింది కాబోలు! తను కొంచెము ముందుగా వచ్చి వున్నట్లయితే పిడుగుపడే సమయానికి తన కారు వంతెనమీద వుండేదా!

ఆ ఆలోచన రాగానే అతను భయకంపితుడయాడు. కుక్కపిల్ల అడ్డంరాకుండా వుంటే ... వడగళ్ళు పడకుండా వుంటే ... తన కారు వేగాన్ని తగ్గించకుండా వుంటే ... పిడుగుపడే సమయానికి కారు వంతెనమీద వుండేదా?

మూర్తి కారును వెనక్కు త్రిప్పాడు. వర్షం తగ్గుముఖం పట్టింది. ఆకాశం వెలవెలాపోయింది, తన కుట్ర ఫలించలేదని కాబోలు. కారును ఆపి, ఆ పల్చని వెలుగులో కుక్కపిల్లకోసం చూశాడు. చెట్టు క్రింద చుట్టుప్రక్కల వెతికాడు. కాని అది కన్పించలేదు. తన ప్రాణాల్ని రక్షించటానికి వచ్చింది కాబోలు! లేకపోతే ఆ సమయంలో, ఆ నిర్జన ప్రదేశంలో, ఆ వాతావరణంలో కుక్కపిల్ల తన కారుకు అడ్డంగా రావటమేమిటి?

ఇదంతా తెలిస్తే శ్యాం బెంబేలు పడుతుంది కాబోలు. "చూశారా చినుకుల్లో బయలుదేరకూడదని చెప్తే నామాట విన్నారూ! పైగా నావన్నీ మూఢనమ్మకాలని ఎగతాళి చేశారు! అదృష్టం బాగుండబట్టి గండం గడిచింది. ఇకమీదటనైనా బయలుదేరేటప్పుడు శకునమూగ్రటా చూసుకొని మరీబయలుదేరండి!" అంటుంది కాబోలు. "జరిగేదేదో జరుగుతుంది కాని ఈ శకునాలు జరగవలసిన దానిని తప్పిస్తాయా?" ఈ మాటంటే శ్యాం వప్పుకోదు ...

మూర్తి అసలీ సంగతులన్నీ శ్యాంకు చెప్పకూడదని నిశ్చయించుకున్నాడు ...

అలవాటును తప్పించి పూర్తిగా చీకటి పడకమునుపే యిల్లు చేరే తనను చూసి 'శ్యాం' ఏమనుకుంటుందోనని ఆలోచించుకుంటూ కారును స్టార్టు చేశాడు మూర్తి.

□□□

---

● ఒకడు : నేను పంపిన చెక్కు అందిందా?

మరొకడు : రెండుసార్లు అందింది. ఒకసారి మీ నుంచి, ఇంకోసారి బాంక్ నుంచి.



# మనసు-మనుసు

## కె. త్రిపుర

రామనాథం గేటుదాటి నాలుగడుగులువేసి ఒక్కసారి వెనక్కితిరిగి చూశాడు. గేటుకు అటూ యిటూ వున్న స్తంభాల మధ్యలో ఒక నల్లరాతిపలక మీద, మెరుస్తున్న బంగారేపు రంగు అక్షరాల్లో "శ్రీనిలయం" అన్నది తెలుగులోను, ఇంగ్లీషులోను కూడా వుంది. ఆ అక్షరాలు కన్పించటానికే అమర్చిన బల్బు వెలుతురులో అవి కొట్టొచ్చినట్టు కనిపిస్తున్నాయి. ఇవతలివేపుకూడా యింటి యజమాని పేరు "రాజారావు, బి. కాం.," అతను వ్యాపారం చేస్తున్న సంస్థ పేరు వివరంగా రాసి వున్నాయి. గేటుకు తోరణంలాగా ఏదో మొక్క అందంగా అల్లుకుంది. గేటుకు అటూ యిటూ వున్న స్తంభాలమీది పెద్ద పెద్ద, గుండ్రటి తెల్లటి బల్బులు ఇంటిముందు వెలుగును విరజిమ్ముతున్నాయి.

"దైవలీల ఎంత చిత్రమైనదీ!" అనుకున్నాడు రామనాథం నిట్టూరుస్తూ. "ఈ సిరీ, సంపదా, అనుభవించడానికి ఒక్కనలుసును కలిగిస్తే, భగవంతుని సొమ్మేం పోయిందో?" అనుకున్నాడు రామనాథం ధోవతీ చివర ఎత్తిపట్టుకుని ముందుకు నడుస్తూ. చీకటి పడుతోంది. కూరల మార్కెట్ కేసి వెళదామనుకున్నా చిల్లర డబ్బులేవీ లేవనే మాట గుర్తొచ్చింది. ఇవాళెందుకో తను ఆ ఇంటిని వదిలి మామూలుగా రాలేక పోతున్నాడు. "కారణం!"— తన స్వంత సమస్యేదో ఆ యింటితో ముడిపడ్డట్టు అనిపిస్తోంది. "భగవంతుడుఎంతచిత్రమైనవాడూ!" అనుకున్నాడు మరోసారి నడుస్తూ రామనాథం. అతనికి జ్ఞాపకమున్నంతలో యీ రెండేళ్ళలోను, ఆఇంటిని గురించి, దేవుని లీలగుంచి, విస్తుబోవడం యిది రెండోసారి.

రెండేళ్ళక్రితం రాజారావు జన్మదినోత్సవ సందర్భంలో డిన్నర్ వంటు చేయడానికి రామనాథం ఆ యింటితో మొదటిసారిగా పరిచయం అయ్యాడు. ప్రత్యేకంఓ వీశెడు జీడిపప్పు వేయించి ఉప్పు కారం చల్లమన్నారు. ఓ స్టీలు గిన్నెలో పోసి మూతపెట్టి వంటింట్లో గట్టు మీద పెట్టాడు తీసుకుంటారుగదా అని.

పదిరోజుల తరువాత మరేదో